


**రికార్డు స్థాయిలో నల్లగొండ డిసిసిబి పురోగతి**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 03 ఏప్రిల్, 2025 | పేజీలు : 06

# రాజీవ్ యువ వికాసానికి 14000 దరఖాస్తులు

## రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి



**ప్రజాపక్షం/యాదాద్రి :** రాజీవ్ యువ వికాస పథకం కింద దరఖాస్తు చేసుకునే తేదీని ఏప్రిల్ 14 వరకు పొడగించినందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లాలోని అందరు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీవోలతో సమావేశము ఏర్పాటు చేసి రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయుటకు తగు సూచనలు జారీచేశారు.నిరుద్యోగ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, ఓబిసి, ఈబీసీ యువతకు అమలు పరుచబడు రాజీవ్ యువ వికాస్ పథకానికి మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ ప్రజా పాలన సేవా కేంద్రాలలో మాన్యువల్‌గా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకుగాను ఏప్రిల్ 14లోగా మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలలో మాన్యువల్‌గా దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం కింద ఇప్పటి వరకు 14000 దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా స్వీకరించడం జరిగిందని తెలిపారు. కార్యాలయంలో ప్రత్యేకించి రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి ప్రజాపాలన సేవా కేంద్రాన్ని, హెల్ప్ డిస్క్‌ను ఏర్పాటు చేయాలన్నారు. మాన్యువల్ దరఖాస్తులను స్వీకరించేందుకుగాను, అన్ని మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు ఫారములను అందుబాటులో ఉంచాలన్నారు. అదేవిధంగా ఇప్పటివరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అన్ని దరఖాస్తుల ప్రింట్ కాపీలు తీసి ఉంచాలన్నారు. రాజీవ్ యువవికాసం కింద స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14లోగా దరఖాస్తు చేసుకునే విధంగా అన్ని గ్రామాలు, మండల, మున్సిపల్ కేంద్రాలలో విస్తృత ప్రచారం చేయాలన్నారు. అలాగే టామ్ టామ్ వేయించాలన్నారు. అధికారులందరు ఈ పథకంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అమలు చేయాలని, క్షేత్ర స్థాయి వరకు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి పథకం విధి విధానాలను స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పనులు నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో వేగవంతంగా నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారాణి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా శిశు సంక్షేమ అధికారి నరసింహా రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, హౌసింగ్ పిడి విజయ సింగ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీరాములు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మిల్లర్ల దోపిడీ నుంచి రైతులను కాపాడాలి

## అఖిలపక్షరైతు సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా

**ప్రజాపక్షం/కోదాడ:** ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి మిల్లర్ల దోపిడి నుండి రైతులను కాపాడాలని అఖిలపక్ష రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం కోదాడ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రంను ఆర్డీవోకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్వింటాకు 2400 ధర చెల్లించి కొనాల్సిన ధాన్యాన్ని మిల్లర్లు కుమ్మక్కై కేవలం 2000 రూపాయలకే కొనుగోలు చేస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా బోరాలలో రైతులు తీసుకవస్తున్న ధాన్యానికి 70 కేజీల చొప్పున కటింగ్ చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా హమీలీలు, గుమస్తా ఛార్జీలు పేరిట బస్తాకు 17 రూపాయల చొప్పున ఇష్టానుసారంగా దోచుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు. ఈ సమావేశంలో అఖిలపక్ష రైతు సంఘం నాయకులు బొల్లు ప్రసాద్, దొడ్డా వెంకటయ్య, బద్దం వెంకటరెడ్డి, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దరావత్ రామంజీ, గోపి, ఉదయగిరి, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం తయారీ ముఠా గుట్టురట్టు

**ప్రజాపక్షం/ నాంపల్లి:** టాస్క్ ఫోర్స్, ఎస్ఓటి పోలీసులు మండలంలో గుట్టుచప్పుడు కాకుండా తయారు చేస్తున్న నకిలీ మద్యం తయారీ ముఠా గుట్టును రట్టు చేశారు. చండూరు మండల కేంద్రానికి చెందిన రమేష్ అనే వ్యక్తి నాంపల్లి మండలంలోని గానుగుపల్లి రెవెన్యూ శివారులో తనకున్న రెండు ఎకరాల భూమిలో కోళ్ల ఫామ్ నిర్మించి కొంత భూమిలో కొబ్బరి తోట పెట్టి ఆ తోటలో నకిలీ మద్యం తయారు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసుల మంగళవారం రాత్రి తనిఖీ నిర్వహించారు. పోలీసుల తనిఖీ సమయంలో కొబ్బరి తోటలో సుమారు 1500 లీటర్లు స్పిరిట్గా అనుమానిస్తున్న నిండి ఉన్న డ్రమ్ములు భూమిలో గుంత తీసి పెట్టినట్లు బయటపడింది. ఈ నకిలీ మద్యం తయారీని కనగల్ మండలం గడ్డం వారి ఎడవల్లి గ్రామానికి చెందిన భార్గవ్, నాంపల్లి మండలానికి చెందిన మరో ఇద్దరితో కలిసి రమేష్ తన వ్యవసాయ క్షేత్రంలో కొన్ని సంవత్సరాలుగా నకిలీ మద్యం తయారు చేసి బెల్ట్ షాపులు, వారికి తెలిసిన వైన్స్ ల ద్వారా అర్ధరాత్రిలో కారులలో తిరిగి అమ్మకాలు జరిపి సొమ్ము తీసుకున్నట్లుగా సమాచారం తెలుస్తుంది. పోలీసులు జరిపే విచారణలోనే నకిలీ మద్యం తయారీకి సంబంధించిన అసలైన సూత్రధా రులు బయటపడే అవకాశాలు ఉన్నాయి.



# ప్రశాంతంగా ముగిసిన 'పది' పరీక్షలు

**ప్రజాపక్షం/నందికొండ:** మర్చి 21 నుండి ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షలు ఏప్రిల్ 2తో ముగిశాయి. చివరి పరీక్ష వ్రాసిన అనంతరం విద్యార్థులు ఆనందంతో వెను తిరిగారు. మొత్తం 317 మంది విద్యార్థులకు గాను స్థానిక నందికొండ మున్సిపాలిటీ పరిధిలో రెండు పరీక్షా కేంద్రాలను అధికా రులు ఏర్పాటుచేయగా అందులో స్థానిక సెయింట్ జోసఫ్ పాఠశాలలో 200 మంది విద్యార్థులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 117 మంది విద్యార్థులు పరీక్ష వ్రాసారు. రెండు పరీక్షా కేంద్రాలలో కలిపి పూర్తి స్థాయిలో 317 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. సైన్స్ పేపరు మినహా మిగతా పరీక్షలన్నీ ఉదయం 9.30 నిముషాలకు ప్రారంభమై మధ్యాహ్నం 12.30 నిమిషాల వరకు కొనసాగింది. వార్షిక పరీక్షలు ప్రారంభం నుంచి చివరి వరకు మొత్తం రెండు పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అటుపోట్లకు తావు లేకుండా సజావుగా పరీక్షలు నిర్వహించామని ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు.

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణంలోని పదవ తరగతి పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిసాయని కోదాడ మండల విద్యాధికారి సలీంషరిఫ్ అన్నారు. మొత్తం 11 సెంటర్లలో 2343 మందికి 2339 మంది హాజరైనట్లు, కేవలం నలుగురు మాత్రమే గైర్హాజరైనట్లు తెలిపారు. దీంతో పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో విద్యార్థులు కేరింతలు, ఆనోందత్సవాల మధ్య హార్షాతిరేకాల మధ్య ఎవరి గ్రామాలకు వారు తల్లిదండ్రులతో కలిసి వెళ్లిపోయారు.



# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువ తేజం కార్యక్రమంలో భాగంగా ఈనెల 5న వివిధ కంపెనీల ద్వారా నిరుద్యోగ యువతీ యువకుల మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుందని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ తెలిపారు. బుధవారం పట్టణంలోని పోలీస్ జిల్లా కార్యాలయంలో పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ నల్లగొండ జిల్లా నిరుద్యోగ యువతీ యువకులు ఈ అద్భుత అవకాశం సద్వినియోగం చేసుకోగలరని సూచించారు.పదవ తరగతి, ఇంటర్, డిప్లమా,ఫార్మసీ,డిగ్రీ ఇంజనీరింగ్, పీజీ స్థాయి విద్యార్థులు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలు లోపు వారు మీ వివరాలను పోలీస్ స్టేషన్లో వెంటనే నమోదు పరుచుకోవాలని కోరారు.ఈ జాబ్ మేళా లో వందకు పైగా కంపెనీలు, 2500 వరకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయని జాబ్ లో సెలెక్ట్ అయిన వారందరికీ వారి అర్హతలను బట్టి కనీస జీతం 13 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ అద్భుత అవకాశం నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## సన్నబియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డ్ హోల్డర్స్‌కు సన్న బియ్యం పంపిణీ చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలలో దేశంలోనే మొట్టమొదటిదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీలతో పాటు ప్రజాకర్షక నిర్ణయాలతో ముఖ్యమంత్రి కొత్త చరిత్రను సృష్టిస్తున్నారని ఆయన అన్నారు. నేడు భువనగిరి ఎమ్మెల్యే పోచంపల్లిలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు రావలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## సరియా నాయక్ ఆశయాలు సాధిద్దాం..



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : మండలంలోని కడప గండి తండాలో కరెంటోత్ సరియా నాయక్(55) అనారోగ్యానికి గురై మృతి చెందాడు. సరియా మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ మాట్లాడుతూ అమరజీవి సరియా గిరిజన తండాలలో పార్టీ బలోపేతానికి కృషి చేశారని ఆయన మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి చిలువేరు అంజయ్య, పార్టీ నాయకులు కలకొండ సంజీవ, రెహమాన్, కప్పల నరసింహ, పల్లె మల్లారెడ్డి, మోత్య, నాను, మోతిరం, గొటియా, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సన్న బియ్యం పంపిణీ

**ప్రజాపక్షం/వలిగొండ** : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నేడు ఉదయం 10:00 గంటలకు వలిగొండ మండల కేంద్రంలోని రామాలయం వీధి వద్ద డీలర్ గట్టు నర్సయ్య చౌక ధరల దుకాణం నందు ప్రారంభించనున్నట్లు తాహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని అందజేస్తారని పేర్కొన్నారు.

## రైతులను మోసం చేస్తున్న ఆంధ్ర గడ్డి కట్టల మిషన్స్

**ప్రజాపక్షం/వేములపల్లి:** గడ్డి కట్టలు కట్టే మిషన్ ట్రాక్టర్స్ వాళ్ళు రైతులను మోసం చేస్తున్నారని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.మండల కేంద్రానికి చెందిన యువరైతు పుట్టల పోలు మరో రైతుతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ఆంధ్ర నుంచి వచ్చిన గడ్డి కట్టల మిషన్స్ వాళ్లు రైతులను మోసం చేస్తున్నారని ఒక్కో గడ్డి కట్టకు100 రూపాయలు తీసుకుంటూ వాటిని సక్రమంగా కట్టకుండా ఒక కట్ట కావాల్సిన గడ్డిని నాలుగు కట్టలు కడుతూ సొమ్ము చేసుకుని రైతులను మోసం చేస్తున్నారన్నారు.




## పేదవారికి అన్నంపెట్టేందుకే సన్నబియ్యం పంపిణీ

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్:** పేదవారికి కడుపు నిండ అన్నం పెట్టేందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలు అన్నారు. బుధవారం మండలంలోని కెటి అన్నారం, కుప్పిరెడ్డిగూడెం, కాసరబాద, కేసారం, గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎమినేటి అభినయ్, నాయకులు సునీల్ రెడ్డి, చింతమళ్ళ



రమేష్, పందిరి మల్లేష్, మద్దెలబోయిన శ్రీనివాస్, చింత వెంకన్న, వీరారెడ్డి, ఆలేటి మాణిక్యం, బొజ్జ సంజయ్, సాయినేత, రాంబాబు, నిఖిల్ నాయుడు, రేషన్ డీలర్లు బొల్లెద్దు శ్రీనివాస్, పొలగాని శ్రీను, ఒగ్గు సురేష్ పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం



**ప్రజాపక్షం/చివ్వెంల:** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న సన్నబియ్యం పంపిణీని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకులు ఇచ్చిన దొడ్డు బియ్యం కోళ్ళఫారాలు, బీరు కంపెనీలకు పనికి వచ్చాయని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం పేదల కడుపు నింపుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఒక్కరికి 6కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్, మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్, మాజీ జెడ్పిటిసి చింతమళ్ళ రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేములపల్లి వాసుదేవ రావు, వెన్న మధుకర్ రెడ్డి, జాఫర్, సమ్మయ్య, నంద్యాల సోమిరెడ్డి, కోణతం అప్పిరెడ్డి, నాగు నాయక్, వేముల చిన్న నర్సిరెడ్డి పాల్గొన్నారు.

## 'త్రిఫ్ట్' అమలులో చేనేత కార్మికులకు న్యాయం చేయాలి




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : త్రిఫ్ట్ పథకం అమలులో చేనేత కార్మికులకు న్యాయం చేయాలని కోరుతూ బుధవారం చేనేత సహకార సంఘం ఎదుట అఖిలపక్షం ఆధ్వర్యంలో చేనేత కార్మిక నాయకులు ధర్నా నిర్వహించారు. జియో ట్యాగ్ కలిగి అర్హులైన ప్రతి చేనేత, అనుబంధ కార్మికులకు పూర్తిస్థాయి న్యాయం చేయాలని, అధికారులు స్వయంగా వెళ్లి ప్రభుత్వ నిబంధనల మేరకు ఎంక్వయిరీ చేసిన అర్హులైన వారందరికీ చేనేత పొదుపు పథకం అమలు చేయాలనీ మగ్గం కలిగి ఉండి జియో ట్యాగ్ లేని కార్మికులను గుర్తించి జియో ట్యాగ్ కేటాయించి పొదుపు పథకంలో చేర్చుకోవాలని, అర్హులైన చేనేత కార్మికులందరికీ పూర్తి న్యాయం జరిగిన తర్వాతనే ఆర్‌డి వన్, ఆర్డి టు ఫారాలను వివిధ బ్యాంకులకు అందజేయాలని వంటి పలు డిమాండ్లను కోరారు. త్రిఫ్టు పథకం కింద అర్హులైన, అనర్హులైన జాబితాను నోటీస్ బోర్డ్ పై ప్రదర్శించాలని అధికారులను కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే నిరవధిక దీక్షకు పూనుకోనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చింత కింది రమేష్, కర్నాటీ పురుషోత్తం, బిజెపి నాయకులు చిక్క కృష్ణ, కోడె బాల నరసింహం, సిపిఐ పార్టీ నాయకులు మిర్యాల కృష్ణమూర్తి, సీత, కృష్ణ, మంగళపల్లి శ్రీహరి, భారత భూషణం, వేషాల మురళి, బింగి భాస్కర్, ఆటిపాముల మహేందర్, ఈపూరి విష్ణు, ముసునూరి రాములు, గుండు ప్రవీణ్ పాల్గొన్నారు.

## భూముల అప్పగింత విరమించుకోవాలి

**ప్రజాపక్షం/చిట్యాలః** హైదరాబాద్ గచ్చిబౌలిలోని సెంట్రల్ యూనివర్సిటికి చెందిన భూమిని ప్రైవేట్ వారికి అప్పగించాలనే ప్రభుత్వ యోచనను విరమించుకోవాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో బుధవారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక భువనగిరి రోడ్డులో రాస్తారోకో, నల్లజెండాల ప్రదర్శన జరిగింది. సిపిఎం నాయకులు జిట్ట సరోజ, మల్లం మహేష్, కత్తుల లింగస్వామి, అరూరి శ్రీను, ఐతరాజు నర్సింహ్మా, సుధాకర్‌రెడ్డి, యాదయ్య, మెట్టు నర్సింహ్మా, రాములు, గుడిసె లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.





## సిసిరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/చండూరుః** చండూరు మున్సిపాలిటీలోని నాలుగవ వార్డులో ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో ఎస్‌డిఎఫ్ నిధులతో మంజూరైన సిసి రోడ్డు నిర్మాణ పనులు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ చండూరు మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాతవెంకటేశ్ యాదవ్, నల్లగొండ జిల్లా ట్రస్మా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు , మాజీ సర్పంచ్‌లు కోడి గిరిబాబు, నల్లగంటి మల్లేశం పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, బిజెపిలకు లేదు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** అడవుల పరిరక్షణ గురించే మాట్లాడే అర్హత బిఆర్ఎస్, బిజెపిలకు లేదని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి, దేశ రక్షణావసరాల పేరుతో విధ్వంసానికి గురికాబోతున్న వికారాబాద్ జిల్లా దామగుండం అడవులను పరిశ్రమల పేరుతో కనుమరుగవుతున్న హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీతో కూడుకున్న కంచ గచ్చిబౌలి అడవులు విధ్వంసం కాకుండా పర్యావరణ పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమణల నుండి కాపాడాలన్నారు. దేశ, రాష్ట్ర వ్యాప్తంగా అడవులను ధ్వంసం చేసిన పార్టీలు తమ రాజకీయ క్రీడలను కానసాగిస్తూ విద్వేశాలను రెచ్చగొట్టే చర్చలు, చర్యలకు పాల్పడడం సరైంది కాదని హితవు పలికారు.

## సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తం




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** సైబర్ నేరగాళ్ళ పట్ల ప్రజలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా సైబర్ సెక్యూరిటి ఇన్‌స్పెక్టర్ టి లక్ష్మీ నర్సయ్య అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెట్టింగ్ యాప్ స్కాం, ఇంపర్సోనేషన్, ఫెక్ ఐపిఎల్ టికెట్ బుక్కింగ్ వంటి సైబర్ మోకాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎపికె ఫైల్స్‌ను ఎవ్వరు కూడా ఇన్‌స్టాల్ చేసుకోవద్దని, లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలన్నారు. సైబర్ ఫిర్యాదులకు 1930, పోలీస్ సహాయం కోసం 100కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ప్రవీణ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యమకారుల చైతన్య యాత్రను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/వలిగొండ** : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో బుధవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి జోగు అంజన్న ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం హైదరాబాదులో చైతన్య యాత్రను ప్రారంభించి బీబీనగర్ మీదుగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు, జనగామ, వరంగల్ నుండి పాలకుర్తి వరకు జరిగే తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ కళాకారులను ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడక ముందు తెలంగాణ ఉద్యమకారులకు మేనిఫెస్టోలో చేర్చిన పథకాలన్నీ ప్రభుత్వం ఏర్పడి దాదాపు సంవత్సరం అయినది కానీ ఉద్యమకారులకు మేనిఫెస్టోలో చేర్చిన పథకాలు అమలు చేయలేదని ఈ మేనిఫెస్టోలో చేర్చే పథకాలని జూన్ 2 తేదీ వరకు అమలు పరిచే విధంగా ప్రభుత్వాన్ని చైతన్య యాత్ర ద్వారా తెలంగాణ ఉద్యమకారులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు గంధ మల్లమ్మ, జిల్లా అధ్యక్షుడు బాలయ్య, గౌరవ అధ్యక్షుడు కళ్ళెం లక్ష్మారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కదిరేని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లైఓవర్ రోడ్డు నిర్మించాలి

**ప్రజాపక్షం/వేములపల్లి:** వేములపల్లిలో ఫ్లై ఓవర్ రోడ్డు నిర్మించాలని సిపిఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అద్దంకినార్కట్ పల్లి ప్రధాన రహదారి పై ఫ్లైఓవర్ లేకపోవడంతో అనునిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగి చాలామంది మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు, మరిన్ని ప్రమాదాలు జరగకుండా నివారించాలంటే ఈ రోడ్డుపై ఫ్లైఓవర్ నిర్మించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు ప్రణీత్ రెడ్డి,పుట్టల సైదులు,మాధవరెడ్డి తదితరులు ఉన్నారు.





## విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్య

**ప్రజాపక్షం/సూర్యాపేట:** విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలని త్రిశక్తి వనిత గ్రూప్ నిర్వహకులు పసుపర్తి జ్యోతికృష్ణమూర్తి కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యా నిలయం యాజమాన్య కమిటీకి రూ. 16వేల విలువైన మూడు బిరువాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నైతిక విలువల పెంపు దిశగా విద్య బోధన జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు కక్కిరేణి శ్రీనివాస్, సామాజికవేత్త గుండా రమేష్, గీతా మమందిరం అధ్యక్షులు మొరిశెట్టి రాంమూర్తి, సంస్థ ప్రతినిధులు నూనె యుగంధర్, పద్మ, సుజాత పాల్గొన్నారు.

## దేవాలయాల కమిటీ చైర్మన్‌గా కొమురయ్య



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మాదాపూర్ గ్రామంలో ఉన్న ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని మాదాపూర్ దేవాలయాల కమిటీ నూతన చైర్మన్ కోడూరి కొమరయ్య అన్నారు. తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో దేవాలయాల కమిటీ గ్రామ పెద్దలు, గ్రామస్థుల సమక్షంలో నిర్వహించిన ఎన్నికలో కోడూరి కొమురయ్యను దేవాలయాల కమిటీ నూతన చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనకు చైర్మన్‌గా అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్‌కు శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సుంకరి శెట్టయ్య, యాట పెంటయ్య, హరి నాయక్, మహదేవుని శ్రీనివాస్, పగిడిపల్లి నరేష్, సిద్దంకి మహేష్, పనగట్ల సుదర్శన్, భూసాని వెంకటేష్, మహదేవుని బాలలింగం, తిప్పని మహేష్, గ్రామస్తులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు రేషన్ డీలర్లు సన్మానం

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను బొమ్మలరామారం రేషన్ డీలర్‌లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొమ్మలరామారం మండలం డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సూర్వి వెంకటేశం గౌడ్, డీలర్ల సంఘం మండల శాఖ అధ్యక్షులు దశరథ నాయక్, రేషన్ డీలర్ల మండల గౌరవ సలహాదారులు బేతాళ సంధ్యా శ్రీనివాసులు, తాడెం అరుణ ఆంజనేయులు, మూగల స్వయంప్రభ తిరుమల మంగ ప్రకాష్, తాను సిద్ధగాని మురళి గౌడ్, జంగయ్య, శివకుమార్, గోవింద్ గౌడ్, యాదగిరి సునీత తదితరులు పాల్గొన్నారు.



# సర్వీస్ రోడ్డు వేయాలి

**ప్రజాపక్షం/వేములపల్లి:** మండల కేంద్రంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సర్వీస్ రోడ్డు వేయించాలని సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ పుష్పలత కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో రోడ్డు విస్తరణలో హైవే రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు వేస్తామని చెప్పిన ఆనాటి కాంట్రాక్టర్ సర్వీస్ రోడ్డు నిర్మించకుండానే పెండింగ్‌లో పెట్టడంతో హైవే పై వెళ్తున్న బాటసారులతో పాటు ద్విచక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు.హైవే వెంట సర్వీస్ రోడ్డుపై నడవడానికి కూడా చోటు లేక ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని నడుస్తున్నప్పటికీ అవగాహన లేని కొంత మంది డ్రైవర్లు అతివేగంతో,అజాగ్రత్తతో వాహనాలను నడుపుకుంటూ ఎంత జాగ్రత్తగా వెళ్తున్నప్పటికీ కార్ల డ్రైవర్లు అతివేగంతో వెళ్తూ జాగ్రత్తగా వెళ్తున్న ద్విచక్ర వాహనదారులకు బాటసారులను



కూడా టక్కర్ చేసుకుంటూ వెళ్లడంతో ప్రమాదానికి గురైన వ్యక్తులు మృతి చెందడంతో పాటు కుటుంబ సభ్యులు వీధిపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికే ఒక్క నెలలోనే పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారన్నారు.అధికారులు స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని లేనట్లయితే బాధిత కుటుంబాలతో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

## అన్యాయంపై ధైర్యంగా పోరాడిన పాపన్న గౌడ్



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** సమాజంలో అన్యాయంపై ధైర్య సహసాలతో వీరోచితంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం చేశారని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న సాహసాలు, మొఘల్ పాలకులతో చేసిన పోరాటాలు, పోరాటం ద్వారా సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఎంతో కృషి చేశారన్నారు. ప్రతి ఒక్కరూ 10 మందికి సహాయం చేయాలని సమమాజంలోని పేదరికం నిర్మూలించేందుకు, సమానత్వం కల్పించేందుకు ఆహార భద్రత కల్పించాలన్నారు. ప్రస్తుత సమాజంలో పోటీ పడే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యను బోధించి ఉపాధి కల్పించేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ పిడి వివి అప్పారావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ నాయక్, సంక్షేమ అధికారులు శంకర్, లత, జగదీశ్వర్ రెడ్డి, కుల సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## పేదవాడి ఆకలితీర్చడమే కాంగ్రెస్ లక్ష్యం



**ప్రజాపక్షం/సూర్యాపేట:** పేదవాడి ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని దురాజ్‌పల్లి, కుడకుడ గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, మాజీ జెడ్‌పిటిసి చింతమళ్ళ రమేష్, మాజీ కౌన్సిలర్ వేములకొండ పద్మ, నాయకులు మద్దెలబోయిన శ్రీనివాస్, తన్వీర్ హుస్సేన్, పందిరి మల్లేష్, చెంచల నిఖిల్ నాయుడు, సాయి నేత, బొజ్జ సంజయ్ పాల్గొన్నారు.

**సన్నబియ్యం పంపిణీ హర్షణీయం**

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేయడం హర్షణీయమని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవన్‌లో ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ సిపిఐ మిత్రపక్షంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించడం సంతోషకరమన్నారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు అందించాలని, బోగస్ రేషన్ కార్డులను ఏరివేసి అసలైన అర్హులకు రేషన్ కార్డులు అందించాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో ఏ ఒక్కరికి నూతన రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు.

## హెచ్‌సియు భూముల వేలాన్ని నిలిపివేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటి భూముల వేలాన్ని ఆపాలని, విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. బుధవారం సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుతో జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 400 ఎకరాల యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాన్ని



రాష్ట్ర ప్రభుత్వం విరమించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేశ్వర్‌లు, నాయకులు రాములు, సైదులు, గోపి, ఏకలక్ష్మీ, శేఖర్, రవి, సత్యం పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధి కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకం కోరకు అర్హులైన ఎస్సీ/ ఎస్టీ/ బీసీ/ మైనారిటీ/ ఈబిసి ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు ఆన్లైన్ లో tgobmms.cgg.gov.in పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాపర్తి భాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు దారులు 2014 తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం కూడా సరిపోతుందని రేషన్ కార్డు (ఆహార భద్రత కార్డ్ ) ఉన్న వారు ఆదాయ ధ్రువీకరణ పత్రం ప్రస్తుత సంవత్సరం ది అవసరం లేదు. రేషన్ కార్డు లేని వారు మాత్రమే కొత్త ఆదాయ ధ్రువీకరణ పత్రం తీసుకొవాలని సూచించారు. స్వీయ అనుభవం, పరిజ్ఞానం ఉన్న యూనిట్‌నే ఎంపిక చేసుకోవాలని కోరారు.మంజూరి అయిన యూనిట్ కాస్ట్‌లో 80 శాతం యూనిట్ సామాగ్రి ఇచ్చే సప్లయర్ కు బ్యాంకు చెక్ ఇస్తారనీ మిగిలిన 20 శాతం అమౌంట్ యూనిట్ పెట్టిన తరువాత సామాగ్రి సప్లయ్ దారుడికి చెక్ ఇస్తారు. లబ్ధి దారుడుకి యూనిట్ (గ్రౌండింగ్ కోసం అమౌంట్) చెక్ యివ్వడం ఉండదని ఈ నెల 14వ తేదీ వరకు ధరఖాస్తు చేసుకోవాలని వివరాలు వెల్లడించారు. రాజీవ్ యువ వికాసంకు సంబంధించి ఎలాంటి సందేహాలున్నా ఎంపిడివో కార్యాలయంలో హెల్ప్ లైన్ లో జూనియర్ అసిస్టంట్ శివ 8688715988కు సంప్రదించవచ్చుని చెప్పారు.

## జగిని టెక్స్‌టైల్స్ చలివేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** శ్రీ జగిని టెక్స్ టైల్స్ ,జగిని దంత వైద్య శాల సంయుక్తగా నిర్వహిస్తున్న చలివేంద్రాన్ని ఈ రోజు 12 వ బె టాలియన్ ప్రాంగణం నందు కమాండెంట్ కె వీరయ్య ప్రారంభించారు. ఈసందర్బంగా కె వీరయ్య మాట్లాడుతు జగిని వెంకన్న సామాజిక సేవల పట్ల,మా ఆఫీస్ ప్రాంగణం లో విజిటర్స్ కూర్చోవటానికి బెంచీలు ఏర్పాటు చేయటం కూడా వారి సేవల గురించి హర్షం వ్యక్తపరుస్తు అభినందనించారు.జగిని టెక్స్ టైల్స్ అధినేత వెంకన్న మాట్లాడుతు గత పదమూడు సంవత్సరాలనుండి పట్టణ ప్రధాన కూడళ్ళలో పదకొండు చలివేంద్రంలు నిర్వహిస్తున్నమని , ఇతర సామాజిక సేవలు ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆదిత్య, అసిస్టెంట్ కమాండెంట్.వెంకన్న నర్సింగ్, మరియు ఆంజనేయ రెడ్డి,ఆర్‌ఐలు కృష్ణ అర్జున్ రావు,రాజు, యుగంధర్,ప్రవీణ్,ఆర్ఎస్‌ఐలు,నాగరాజు, కృష్ణ మరియు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/చివ్వెంల:** మండలంలోని కుడకుడ గ్రామ సమీపంలోని శ్రీ అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్టులో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు ట్రస్టు నిర్వహకులు దేవరకొండ వనజ బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈనెల 30న జిల్లా కేంద్రంలోని మెట్రో ఆసుపత్రికి చెందిన వారు ఆసుపత్రి అంబులెన్స్‌లో ఒక గుర్తు తెలియని వ్యక్తిని తీసుకవచ్చి అమి తినడం లేదని తమ ట్రస్టుకు అప్పగించినట్లు తెలిపారు. తమ ఆసుపత్రి ఎదుట రెండు రోజులుగా ఏమి తినకుండా ఉన్నాడని చెప్పి తమ ట్రస్టుకు అప్పగించినట్లు తెలిపారు. మృతుడు 5.6 ఎత్తు, బ్లూ క లర్ జీన్స్, నేవి బ్లూ కలర్ షర్టు ధరించి గడ్డం పెరిగి ఉందని తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ మహేశ్వర్ తెలిపారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం

**ప్రజాపక్షం/చండూరు:** నల్లగొండ ఎస్పీ నాయకత్వంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మెగా జాబ్ మేళాను ప్రతి యువత సద్వినియోగం చేసుకోవాలని చండూరు ఎస్‌ఐ ఎన్. వెంకన్న తెలిపారు. నల్లగొండ ఎండ్ హైదరాబాద్‌లోని ప్రధాన కంపెనీలలో 2500 ఉద్యోగాలు తో భర్తి చేయడం జరుగుతుందని అన్నారు. 10వ తరగతి మరియు అంతకంటే పైగ చదువుకున్న వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఆసక్తి ఉన్న యువత 8712667736 నెంబర్‌కు కాల్ చేసి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చునని సూచించారు.



## చలివేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/ మాడ్గులపల్లి:** మాడ్గులపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అద్దంకి నార్కట్‌పల్లి రహదారిపై చలివేంద్రాన్ని బుధవారం ఎంపీడీవో తిరుమలస్వామి, ఎస్‌ఐ కృష్ణయ్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో బాటసారులు దాహార్తికి ఇబ్బందులు పడకుండా ఉండేందుకుగాను చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ సిబ్బందిని వారు అభినందించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పుల్లెంల సైదులు, ఖాసీం, వెంకన్న, నరేష్ ఉన్నారు.

## గుర్రం సాయికృష్ణరెడ్డికి ఘన సన్మానం



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామానికి చెందిన గుర్రం మోహన్‌రెడ్డి స్వరాజ్యం ల కుమారుడు గుర్రం సాయికృష్ణరెడ్డి ఇటీవల వెలువడిన గ్రూప్2 ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో 11వ ర్యాంక్ సాధించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తూ బుధవారం అనంతారం గ్రామంలో వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ రిటైర్డ్ ఇంజనీర్ దామోదర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ డెన్నిస్ రెడ్డిల ఆధ్వర్యంలో గ్రూప్2 సాధించిన గుర్రం సాయి కృష్ణరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బొంగు శ్రీశైలం, మాజీ సర్పంచ్ రాజారత్నం, దిలీప్‌రెడ్డి, లక్ష్మీ నర్సు, వీరస్వామి, సాయికృష్ణ, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్టు సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఈనెల 13న సోమాజి గూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించే తెలంగాణ జర్నలిస్టు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమ జేఏసీ నాయకులు అంజన్న అన్నారు. బుధవారం పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ జర్నలిస్టు సమ్మేళన గోడ పత్రికను తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్‌బైరాగితో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. జర్నలిస్టులకు అక్రిడేషన్లు, హెల్త్‌కార్డులు, ఇంటి స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో రాజేందర్, ప్రసాద్, యాదగిరి, బాబన్న, శంకర్, అబ్రహం తదితరులు ఉన్నారు.



# మెగా జాబ్ మేళాను సద్వినియోగం

**ప్రజాపక్షం/ నిడమనూరు:** ఈనెల ఐదున నల్లగొండ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ జె గోపాల్ రావు తెలిపారు. బుధవారం నిడమనూర్ పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా ఈనెల 5న జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించే జాబ్ మేళాలో నిడమనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి గ్రామం నుండి కనీసం పదిమంది యువకులు జాబ్ మేళాకు హాజరయ్యే విధంగా ఉండాలని, జాబ్ మేళాకు హాజరయ్యే యువతి యువకులు కనీసం పదవ తరగతి పాస్ ఐ ఉండాలని,తమ నైపుణ్యంతో ఎంపికైన యువతీ యువకులకు అపాయింట్మెంట్ ఆర్డర్ వెంటనే అందించడంతోపాటు వారి నైపుణ్యానికి తగిన వేతనాన్ని చెల్లించడం జరుగుతుందని ఆయన తెలిపారు, సుమారు 100 కంపెనీలు నిర్వహించే ఈ జాబ్ మేళాలో 2500 మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని యువత తమ కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలవాలన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు చేసుకోవాలి

**ప్రజాపక్షం/ మాడ్గులపల్లి:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి యువతీ, యువకులు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో తిరుమలస్వామి బుధవారం అన్నారు. రాజీవ్ యువ వికాసం 2025 సంవత్సరానికి గాను ఏడాదికి రూ.1.50లక్షల ఆదాయం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ, ఈడబ్లుఎస్ కేటగిరిలకు చెందిన వారు ఈనెల 14లోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు. రేషన్‌కార్డు ఉన్న వారు ఆదాయం సర్టిఫికెట్ సమర్పించాల్సిన అవసరం లేదని, రేషన్‌కార్డు లేని వారు ఆదాయం సర్టిఫికెట్ సమర్పించాలన్నారు. దరఖాస్తుదారులు వ్యవసాయేతర పథకాలకు 21సంవత్సరాల నుంచి 55 సంవత్సరాలలోపు వయస్సు ఉండాలని, వ్యవసాయానికి సంబంధించిన పథకానికి 21 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల వయస్సు ఉండాలన్నారు. రూ.50వేల లోపు రుణానికి వంద శాతం రాయితీ, రూ.1లక్షలోపు రుణానికి 90శాతం రాయితీ పది శాతం బ్యాంకు రుణం, రూ.1లక్ష నుంచి రూ.2లక్షల లోపు రుణానికి 80శాతం రాయితీ 20శాతం బ్యాంక్ రుణం, అదేవిధంగా రూ.2లక్షల నుంచి రూ.4లక్షల రుణానికి 70శాతం రాయితీ 30శాతం రుణం బ్యాంక్ ద్వారా అందించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల యువతీ, యువకులు ఈనెల 14లోపు ఆన్‌లైన్ ద్వారా కాని, ఎంపీడీవో కార్యాలయంలో గాని దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## సమాజ సేవలో యువత ముందుండాలి

**ప్రజాపక్షం/మునుగోడు:** సమాజ శ్రేయస్సు కొరకు యువత సమాజ సేవలో ముందుండాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో అస్వ సేన యూత్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మంగళవారం కాంగ్రెస్ మండల నాయకులతో కలిసి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి దృష్టిలో పెట్టుకొని మండల కేంద్రానికి పని నిమిత్తం వచ్చే వివిధ గ్రామ ప్రజల దప్పిక తీర్చేందుకు అస్వసేన యూత్ ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, మాజీ ఎంపిపిలు పోలగొని సత్యం, కర్నాటి స్వామి యాదవ్, మాజీ



జెడ్‌పిటిసి జాజుల అంజయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, విష్ణువర్ధన్ రెడ్డి, మిరియాల వెంకన్న, జిట్టాగోని యాదయ్య, పాలకూరి యాదయ్య, మాదగొని రాజేష్ గౌడ్, కుంభం చెన్నారెడ్డి,పందుల మల్లేష్, సాగర్ల లింగ స్వామి పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజా పక్షం/హాలియా:** గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. హాలియా మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు అధిక పశుసంపదను కలిగి ఉంటారని ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలలో తమ పశు సంపదకు కావలసిన వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశువులకు,గొర్రెలకు, గేదెలకు,మేకలకు వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం వలన నష్టాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. వైద్య శిబిరంలో 70 మంది రైతులకు చెందిన పశువులకు కావలసిన చికిత్స చేసి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ యాదవ్,మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, మార్కెట్ సూపర్వైజర్ ఖలీల్, మండల పశు వైద్యాధికారి మహిపాల్ రెడ్డి,జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి పాల్గొన్నారు.



## నల్లమలలో సేవా కార్యక్రమం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నల్లమల అడవిలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు మద్దతుగా విద్యుత్‌శాఖ ఉద్యోగులు ముందుకు వచ్చారు. విద్యుత్ బీసీ రాష్ట్ర నాయకులు, సామాజికవేత్త మారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం మిర్యాలగూడ నుంచి ప్రత్యేక బృందం ఏర్పడి నల్లమల అడవుల్లో ఒకరోజు కార్యక్రమంలో భాగంగా కొల్లం చెంచుపెంటకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన చెంచు గిరిజనులకు రూ.5వేల విలువైన స్టీల్ సామాన్లు, బిందెలు, బకెట్లు, గిన్నెలు, చేనేత దుస్తులు, దుప్పట్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో సుధాకర్, బంగారు రవికుమార్, పాండురంగ, కృష్ణ, సతీష్, రాజశేఖర్, విజయ, రాధిక, అరుణ్‌కుమార్, వెంకటేష్, అశోక్, భాస్కర్, అరుణ్‌కుమార్, విజయ, శ్రీలత, ప్రభాకర్, కోటేష్, నాగరాజు, బాలు పాల్గొన్నారు.

## 'ఉపాధి' సిబ్బందికి అందని వేతనాలు



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల వ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ లో పనిచేస్తున్న సిబ్బందికి గత మూడు నెలలుగా వేతనాలు అందకపోవడంతో ఉపాధి హామీ సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎంపిడివోకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తక్షణమే ప్రభుత్వం, అధికారుల స్పందించి వేతనాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి అందజేసిన వారిలో ఏపివో ఇమ్మానియేల్, సోమన్న, టిఏ పల్లవి, టిఏ గిరి, టిఏ నరేంద్ర, సివో, ఫిల్ట్ అసిస్టెంట్లు జమున, నవనీత, అరుణ తదితరులు ఉన్నారు.

## చౌరస్తాలో చలివేంద్రాల ఏర్పాటు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని చౌరస్తా, బస్టాండ్ వద్ద గ్రామ పంచాయతీ సహకారంతో ఏర్పాటు చేసిన రెండు చలివేంద్ర కేంద్రాలను బుధవారం మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, ఆర్టీసి డిఎం రమేష్‌బాబులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో సామాన్య ప్రజల దాహార్తిని తీర్చడం కొరకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం సంతోషకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, మండల అధ్యక్షులు మంగ్యానాయక్ పాల్గొన్నారు.

## పేదలకు సన్నబియ్యం పంపిణీ

**ప్రజాపక్షం/ మాడ్గులపల్లి:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్న బియ్యం పంపిణి పథకాన్ని బుధవారం మండల కేంద్రంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ప్రారంభించి లబ్ధిదారులకు అందచేశారు. ఈ



కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు వెంకన్నయాదవ్, బోడ యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు కొండేటి శంకర్, చింతరెడ్డి సైదిరెడ్డి, చెన్నయ్య, దుర్గయ్య, సతీష్, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర మంత్రి వర్గంలో గిరిజనులకు చోటు కల్పించాలి

**ప్రజాపక్షం/దేవరకొండ:** కాంగ్రెస్ పార్టీ దేవరకొండ ఎంఎల్ఎ నేనావత్ బాలునాయక్‌కు రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, ఏఐసిసి అధిష్టానానికి టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్ నల్గొండ జిల్లా కన్వీనర్ నర్ర బాలు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా తీర్పులో భాగంగా గిరిజనులు ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి గిరిజనులు ఆశీర్వదించారని, రాష్ట్రంలో 11 శాతం ఉన్న గిరిజనుల అభ్యున్నతి కోసం కృషి చేయాలంటే గిరిజనులకు అలాగే గిరిజన ముద్దు బిడ్డగా పార్టీ పట్ల విధేయత విశ్వాసం అపార అనుభవం కలిగిన దేవరకొండ ఎంఎల్ఎ బాలునాయక్‌కు మంత్రిగా అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ఎంఎల్ఏ బాలునాయక్‌కు మంత్రిగా అవకాశం ఇస్తే దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికోసం, పార్టీ అభ్యున్నతి కోసం పాటుపడతారని నియోజకవర్గంలో ప్రజలు, కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారని ఆయన తెలిపారు.

## చెక్కులు అందజేత



**ప్రజాపక్షం/మునుగోడు:** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో మండలంలోని చోల్లేడు గ్రామానికి చెందిన వనం యాదయ్య,బొడ్డు పద్మాల కు మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం మండల కేంద్రంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సైదులు, చోల్లేడు గ్రామశాఖ అధ్యక్షులు బూడిగాపాక రవి, మాజీ సర్పంచ్‌లు ముప్ప రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## పీడిత వర్గ పోరాట యోధుడు పాపన్న

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ పట్టణ కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద వలిగొండ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ తొలి బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. మొగలాయీ పరిపాలన కు వ్యతిరేకంగా పోరాడి, పీడిత వర్గ పోరాట యోధుడనీ,గోల్కొండ కోటపై బహుజన జెండా ఎగురవేసిన గెరిల్లా పోరాట యోధుడనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో వలిగొండ పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు కొండూరు అంజయ్య గౌడ్, ఉపాధ్యక్షులు బత్తిని దేవేందర్ గౌడ్, కార్యదర్శి పబ్బు స్వామి గౌడ్, మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్, బందారపు లింగస్వామి గౌడ్, మారగోని నరసింహ గౌడ్, బత్తిని సహదేవ్ గౌడ్, బత్తిని సత్యనారాయణ గౌడ్, కొండూరు భాస్కర్, బత్తిని నరసింహ గౌడ్ ( డైరెక్టర్) పాల్గొన్నారు.



# ప్రాణం తీసిన మహాలక్ష్మి పథకం

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** కాంగ్రెస్ ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటో కార్మికుడు పబ్బ శ్రావణ్ కుమార్ గౌడ్ పురుగులమందు తాగి బలవత్ మరణానికి పాల్పడ్డాడని పలు ఆటో యూనియన్ నాయకులు అన్నారు. వివరాల్లోకెళ్తే ఆటో కార్మికుడు పబ్బ శ్రావణ్ కుమార్ గౌడ్ ఉచిత బస్సు వలన కొన్ని రోజులుగా కుటుంబ పోషణ భారంగా మారి అప్పుల బాధ భరించలేక ఆటో ఫైనాన్సులు కట్టలేక పురుగుల మందు తాగి మృతి చెందాడు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు వలన ఎంతో మంది ఆటో కార్మికులు బలవత్ మరణానికి పాల్పడుతున్నారని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి ఆటో కార్మికుల పైన శ్రద్ధ వహించాలని ఆటో కార్మికులు డిమాండ్ చేశారు. పబ్బ శ్రావణ్ కుమార్ గౌడ్ మృతికి కాంగ్రెస్ ప్రభుత్వం పాలనకు నిరసనగా భువనగిరిలోని జిల్లా ఏరియా హాస్పిటల్ నుండి ప్రిన్స్ చౌరస్తా వరకు భారీనిరసన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ తక్షణమే



మిత్రుడు శ్రావణ్ కుమార్ కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకొని రూ.25 లక్షల ఆర్థిక సాయం అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకుడు తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసీ జిల్లా అధ్యక్షులు కొమ్ము జగదీష్ బాబు, జై భీమ్ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎలవర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గూడా నర్సింగ్ రావు, జై భీమ్ స్వర్ణగిరి అధ్యక్షుడు ఎస్‌కె నిజాం, ప్రధాన కార్యదర్శి ఎండి మజీద్, ఎస్‌కె జాంగిర్, యాట మధు, స్వర్ణగిరి మాజీ అధ్యక్షులు తారాల ఉపేందర్, స్వర్ణగిరి ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు మర్రి శివ కుమార్, ఉపాధ్యక్షులు బోడ స్వామి, కోశాధికారి, ఎడ్ల నరేష్, ఉపాధ్యక్షుడు తిరుమణి శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న వర్ధంతి



**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 316వ వర్ధంతిని ఘణంగా నిర్వహించారు. కనకదుర్గ సెంటర్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పాపన్న గొప్పతనాన్ని గురించి వివరించారు. నివాళులు అర్పించిన వారిలో సంఘ నాయకులు మారగోని అంజనేయులు, రమేష్‌గౌడ్, రేగులగడ్డ నర్సింహ్మా, కొంపల్లి శ్రీనివాస్, పంతంగి వెంకన్న, ఉయ్యాల మల్లేష్, పొన్నం లక్ష్మయ్య, దేశగోని బాలరాజు, కాసుల రాములు, కాసుల శంకరయ్య, గుండాల సత్తయ్య, పల్లె వెంకన్న, కళ్ళెం నరేందర్, మార్క నర్సింహ్మా, కొమ్మగాని కృష్ణ తదితరులున్నారు.

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** బహుజన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నరసయ్య, మాజీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, రంగ సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు నాతి రాజు గౌడ్, డైరెక్టర్ రంగ స్వామి గౌడ్, లోడి శ్రీను గౌడ్,నాయకులు గుండెగాని ఐలయ్య గౌడ్, చెరుకు విష్ణు గౌడ్, చెరుకు శ్రీను గౌడ్, రాగటి సత్యనారాయణ గౌడ్, బూడిద శేఖర్ గౌడ్, నర్సింహా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఈతకు వెళ్లి విద్యార్థులు గల్లంతు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** మండలంలోని దేష్ ముఖి గ్రామంలో ఉన్న ఓ ప్రముఖ కళాశాల విద్యార్థులు స్టోన్ మైనింగ్ క్వారీలో వెలసిన చెరువులోకి ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు గల్లంతైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం ఓ ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన ఐదుగురు విద్యార్థులు కాలేజీ ముగిసిన తర్వాత రెండు ద్విచక్ర వాహనాలపై ఈతకని బయలుదేరుతుండగా మధ్యలో ఒకరు తిరిగి కళాశాలకు చేరుకోగా మిగిలిన నలుగురు బైక్ పై స్టోన్ మైనింగ్ పెద్ద పెద్ద అగాధాలుగా ఉన్న క్వారీల్లో చెరువులను తలపించే విధంగా ఉన్న నీటిలోకి ఈతకని వెళ్లిన నలుగురి విద్యార్థులలో ఇద్దరు బయటపడగా మరో ఇద్దరు విద్యార్థులు ప్రమాదవశాత్తు నీళ్లలోకి జారిపడి పోయారు. ఈత రాక గల్లంతయ్యారు. వెంటనే 100 డయల్ ఫోన్ ద్వారా ఇద్దరు విద్యార్థులు పోలీసులకు సమాచారం అందించగానే వెంటనే హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని డెడ్ బాడీ ఆచూకీ కోసం రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. రాత్రి అయినా కూడా లైట్లు ఏర్పాటు చేసుకుని ఆచూకీ కోసం పోలీసులు ఉన్నతాధికారులు ఏసిపి, సీఐ, ఎస్సై ముమ్మర గాలింపు కొనసాగించారు. గల్లంతయిన వారు బీటెక్ సిఎస్సి బ్రాంచ్ ప్రథమ సంవత్సరం చదువుతున్నారని కూకట్పల్లి మియాపూర్‌కు చెందినవారుగా





గుర్తించారు పోలీసులు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భాస్కర్ రెడ్డి బృందం తెలిపారు.

# నేడు ఎంఎల్ఏ బాలునాయక్ పర్యటన

**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ నియోజకవర్గంలో గురువారం దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ పర్యటించనున్నారు. ఉదయం 11 గంటలకు డిండి మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12.30నిమిషాలకు చందంపేట మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణి కార్యక్రమంలో పాల్గొని, మధ్యాహ్నం 1.30నిమిషాలకు నేరేడుగొమ్ము మండలం చెంచుకాలనీ(పలుగుతండా)లో సన్న బియ్యం పంపిణి కార్యక్రమంలో పాల్గొంటారు. 2.30నిమిషాలకు దేవరకొండ పట్టణంలోని 11వ వార్డులో రేషన్ షాపు వద్ద సన్న బియ్యం పంపిణి కార్యక్రమంలో పాల్గొననున్నట్లు ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## రాజీవ్ యువవికాస్ సద్వినియోగం

**ప్రజాపక్షం/తుర్కపల్లి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ వికాస్ పథకానికి రేషన్ కార్డు ఉన్నవారికి ఆదాయ ధ్రువీకరణ పత్రం అక్కర్లేదని, మండల ప్రజలు యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తుర్కపల్లి మండల తహసీల్దార్ దేశ్యా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జహంగీర్, గిద్దె కరుణాకర్, మోహన్ బాబు, బోయిని సత్తయ్య, జక్కుల వెంకటేష్, గడ్డమీది నిఖిల్ గౌడ్, మీసేవ మురళీధర్ రాజ్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోండి...




**ప్రజాపక్షం/దేవరకొండ:** నల్గొండ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రాజీవ్ యువ వికాసం పథకానికి మునిసిపల్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రం ద్వారా ఈనెల 14 వరకు దరఖాస్తు చేసుకోవాలని మునిసిపల్ కమీషనర్ సుదర్శన్ తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధృవీకరణ, ఆధాయ ధృవీకరణ పత్రాలు, బ్యాంక్ పాస్ బుక్, పాస్ ఫోటో, వ్యవసాయానికి సంబంధించి దరఖాస్తు చేసుకునే వారు భూమి పాస్ బుక్, ట్రాన్స్‌పోర్ట్‌కు సంబంధించి దరఖాస్తు చేసుకునే వారు డ్రైవింగ్ లైసెన్స్‌లు జతపరిచి కార్యాలయం నందు ప్రజా పాలన సేవా కేంద్రంలో సమర్పించాలని తెలిపారు.

## యూనివర్సిటీ భూముల విక్రయం విరమించుకోవాలి

**ప్రజాపక్షం/నిడమనూరు:** హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని 400 ఎకరాల భూములను రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం నిరసిస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పార్టీ శ్రేణులు కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు,ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను,మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీ భూములవిక్రయాన్ని విరమించుకుని హైదరాబాద్ నగరానికి ఆక్సీజన్ అందించే అటవీ సంపద ను, అక్కడ ఉన్న వన్యప్రానులను కాపాడాలని ప్రభుత్వం నియంత పోకడలు మాని,ఆ భూములను యూనివర్సిటీ అభివృద్ధికి కేటాయించాలని,అందుకు సీపీఎం పోరాటాలు నిర్వస్తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య, మలికంటి చంద్రశేఖర్, ఆకారం నరేష్,కుంచెం శేఖర్, వింజమూరు శివ, తోటపల్లి బాల నారాయణ,ముత్యాల కేశవులు,పుల్లయ్య,శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ,లింగయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.



## సన్నబియ్యం పంపిణీ

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని అందరితో పాటు పేదలు కూడ మంచి ఆహారాన్ని అందించాలని, వారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టాలని ఉచితంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగ రోజున ప్రారంభించటం జరిగిందని అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశానుసారం తుర్కపల్లి మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ దేశ్య, ప్రత్యేక అధికారి ఎంపీడీఓ జాన్సీ లక్ష్మీ భాయ్, కార్యదర్శి, గ్రామ ముఖ్య నాయకులు, సంఘ బంధం అధ్యక్షురాలు, ఫీల్డ్ అసిస్టెంట్, రేషన్ కార్డు దారులు, గ్రామ స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు, సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ వేడుకలు

**ప్రజాపక్షం/యాదాద్రి :** ఏప్రిల్ 2 భువనగిరి 108 కార్యాలయంలో అంతర్జాతీయ ఇఎంటి డే సెలబ్రేషన్స్ ఘనంగా చేసుకోవడం జరిగింది. 108 అంబులెన్స్‌లో పనిచేసే ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఈఎంటి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని ఈఎంటిలకు ఒక గుర్తింపు రోజుగా జరపడం సంతోషకరమని ప్రజల ప్రాణాలను కాపాడడం లైఫ్ సేవింగ్ ఎంతో తృప్తి దయకరంగా ఉందని సమావేశంలో పాల్గొన్న 108 సిబ్బంది భువనగిరి, ఆలేరు, వలిగొండ, తురకపల్లి, యాదగిరిగుట్ట సిబ్బంది అందరూ కలిసి యాదాద్రి జిల్లా 108 ఇన్చార్జ్ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈఎంటి విశ్వం, వెంకటేష్, దినేష్, రోజా, శశికిరణ్, పైలెట్లు వెంకటేష్, హీరోలా ల్, చిన్న కుమార్, నరేష్ సమీరుద్దీన్, బీరకాయల మహేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కెబినేట్‌లోకి లంబాడాలను తీసుకోవాలి

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** రాష్ట్ర కేబినేట్‌లోకి గిరిజన లంబాడా సోదరులను తీసుకోవాలని లంబాడ హక్కుల పోరాట సమితి, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర కేబినేట్‌లోకి గిరిజన లంబాడాలను తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ ఇల్లు ముట్టడికి వెళ్లే నాయకులను పోలీసులు అక్రమ అరెస్టులు చేశారని మండిపడ్డారు. లంబాడాల ఓట్లను ఉపయోగించుకొని మమ్ములను పట్టించుకపోవడం అన్యాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ దీరావత్ రమేష్ నాయక్, భూక్య శేఖర్ నాయక్, మూదవత్ అశోక్ నాయక్, అరుణ్ నాయక్, మాలోత్ నరేష్ నాయక్, రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# శాంతియుతంగా ఉద్యమించాలి



**ప్రజాపక్షం/అనంతగిరి:** భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మన జాతిపిత మహాత్మాగాంధీ ముందుండి శాంతియుతంగా ఉద్యమించి ఆనాటి కాంగ్రెస్ పార్టీతో పాటు దేశ వ్యాప్తంగా ఉన్న ఉద్యమ శక్తులను ఏకం చేసి దేశానికి స్వాతంత్ర్యం సాధించారని వారి ఆశయాలను కొనసాగిస్తూ వారి కృషిని ప్రజలకు వివరించినట్లు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో భాగంగా వికలాంగుల హక్కుల కోఆపరేటివ్ కార్పోరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని గొండ్రియాల, కొత్తగూడెం గ్రామాల్లో పాదయాత్రనుద్దేశించి మాట్లాడారు. నేటి బిజెపి ప్రభుత్వం ఒక పక్క రాజ్యాంగాన్ని మార్పుదానికి ప్రయత్నం చేస్తూ మరో పక్క రాజ్యాంగ నిర్మాత దేశ ప్రజలందరికి సమానంగా హక్కులు కల్పించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నుద్దేశించి అమీత్‌షా కించపర్చడాని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి, కొండపల్లి వాసు, బుర్ర పుల్లారెడ్డి, బాబునాయక్, ఈదుల కృష్ణయ్య, మాగి నరేష్, నెల్లూరి వెంకటప్పయ్య, ఉమామహేశ్వరరావు, ఏటుకూరి రమేష్, మండపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్‌లకు పాల్పడితే చర్యలు




**ప్రజాపక్షం/ మానవపాడు :** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం మండల స్టేజి రోడ్డునా బెట్టింగ్ యాప్ గురించి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బుధవారం ఎస్ఐ చంద్రకాంత్ మాట్లాడుతూ యువత సన్మార్గంలో ప్రయణించాలి యువత బెట్టింగ్ యాప్ లకు దూరంగా ఉండాలని క్రమశిక్షణతో ఉండి మంచిగా చదివి ఉన్నత స్థాయిలకు ఎదగాలని మానవపాడు మండల ఎస్ఐ చంద్రకాంత్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం మానవపాడు స్టేజినా బెట్టింగ్ యాప్ ల పై ఆయా గ్రామాల రైతు ప్రజలకు చదువుకుంటున్న యువకరులకు వాహనదారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆన్‌లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ వేర్ ఉందని, పెక్ లింక్స్ తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకునే అవకాశం ఉన్న క్రమంలో గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త శంతకుమార్ వివిధ గ్రామాలైన జల్లాపురం, బోరవెల్లి, పల్లెపాడు, చందూరు మానవపాడు ప్రజలు పాల్గొన్నారు.

# కమిషనర్ సూచన మేరకే బావిని పూడ్చాం

**మాజీ మున్సిపల్ చైర్మన్ వేణుగోపాల్ వెల్లడి**

**ప్రజాపక్షం/ జోగులాంబ గద్వాల ప్రతినిధి:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కొత్త బావిని పూడ్చావాలని 2017 లో అప్పటి కమిషనర్ నోటిసుల మేరకు ఆ బావిని పూడ్చామని మాజీ మున్సిపల్ చైర్మన్ వేణుగోపాల్ తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 1975లో సర్వే నంబర్ 850 లోని 2.20 ఎకరాని భూమిని కొన్నామని, కొత్త బావి వాయువ్య దశకు ఉండడంతో వాస్తు ప్రకారం వదిలేశామన్నారు. సమీపంలోనే బాయ్స్ హాస్టల్ ఉండడంతో పలుమార్లు ఆదుకుంటూ ఆ బావిలో పడ్డారని, వారంలోగా బావిని పూడ్చాలని కమిషనర్ నోటీసు జారీ చేశారన్నారు. లేనిపక్షంలో మున్సిపాలిటీ తరపునా బావిని పూడ్చి అందుకు ఆయిన ఖర్చును రికవరీ చేస్తామని నోటిసులో పేర్కొన్నారన్నారు. అందుకు అనుగుణంగా నెమ్మదిగా బావిని పూడ్చగా ఇటీవల ఫంక్షన్ హాల్ లోకి పాయు రావడంతో వినియోగదారులకు ఏదైనా ప్రమాదం జరిగితే ఇబ్బంది అనే కోణంతో భావిని మట్టితో పూడ్చామన్నారు. ఆ బావిని కలుపుకుంటే కూడా ప్రస్తుతం ఒక గుంట పొలం తక్కువనే ఉందన్నారు. కొందరు స్వార్థ రాజకీయాల కోసం ఆక్రమించుకున్నారని ప్రచారం చేస్తున్నారన్నారు. మున్సిపాలిటీ ఇచ్చిన నోటీస్ తో పాటు మా డాక్యుమెంట్లను హై కోర్టులో అప్పీల్ చేయగా నాట్ ఇందర్ ఫెయిర్ అని, ఇంటరిమ్ ఆర్డర్ ఇచ్చిందని తెలిపారు. చరిత్రాత్మక కట్టడాలు సమాజం కోసం ఇప్పటికైనా ఆ బావిని వదిలేసేందుకు మాకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు.

# తక్షణమే స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలి




**ప్రజాపక్షం/మానవపాడు:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూరు నియోజకవర్గం మానవపాడు మండల కేంద్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం విశాలమైన సీసీ రోడ్డు వెయ్యడం జరిగింది. ఇట్టి రోడ్డు ఏర్పాటు కావడంతో స్థానిక ప్రజలు అన్ని గ్రామాల ప్రజలు సంతోషించారు. అప్పుడు సంతోషించిన ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నా మాటలు అక్కడక్కడ గుసగుసలుగా వినిపిస్తున్నాయి. ఇట్టి రోడ్డుకు ఒక వైపు మండల ప్రభుత్వ ఎమ్మార్వో ఎంపిడిఓ, ఎంఈఓ, అగ్రికల్చర్ కార్యాలయాలకు , బ్యాంకులు, ప్రభుత్వ హస్పిటల్, మీ సేవా కేంద్రాలకు తరచుగా అధిక సంఖ్యలో తమ దగ్గర ఉన్న చిన్న పెద్ద వాహనాల మీద వస్తుంటారు. ఇప్పటికైన ప్రభుత్వ అధికారులు స్పందించి ఇట్టి రోడ్డు పైన వాహనాల వేగాన్ని తగ్గించే విధంగా స్పీడ్ బ్రేకర్స్ వెయ్యాలని కోరుతున్న స్థానికులు ఆయా గ్రామాల ప్రజలు, సమాచార హక్కు చట్టం కార్యకర్త శాంతకుమార్.



## అన్నదాన కార్యక్రమం

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ గరిసే రవి కుమారుడు ఋషికేష్ జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలోని సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో బుధవారం కేక్ కట్ చేసి అరటి పండ్ల పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగాపురం సతీష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మైసొల్ల ప్రవీణ్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు గుండాల సాయికుమార్, లక్ష్మీ డిజిటల్ అధినేత బొమ్మగోని మహేష్ కుమార్ గౌడ్ మరియు ఘర్ష రవి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భూములను కాపాడాలి




**ప్రజాపక్షం/కోదాడ :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో 400 ఎకరాల భూములను అమ్మివేయడానికి సెంట్రల్ యూనివర్శిటి విద్యార్థులపై కేసులు ఎత్తివేయాలని సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కోదాడ జాతీయ రహదారిపై చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తన ఖజానాని నింపుకోవడం కోసం యూనివర్శిటి భూములను వేలం వేయడం అన్యాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు షేక్ సైదా, దాసరి శ్రీనివాస్, మరియన్న, ఏసోబు, ఏడుకొండలు, శ్రీనివాస్, సత్తిరెడ్డి, వెంకన్న, శరభంద, రాంబాబు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా యాస జనతారెడ్డి ఎన్నిక



**ప్రజాపక్షం/నూతనకల్:** మండలంలోని పెదనెమిల గ్రామానికి చెందిన కాంగ్రెస్ ప ఆర్టీ సీనియర్ నాయకులు యాస జనతారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియామితులయ్యారు. దీంతో బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యాస జనతారెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ముత్యంగౌడ్ మరణం బాధాకరం



**ప్రజాపక్షం/ ఆత్మకూర్(యం) :** మండలంలోని ఉప్పలపహాడ్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఆకుల సరిత భర్త ఆకుల ముత్యం గౌడ్ అనారోగ్య కారణంగా మరణించారు. వారి కుటుంబాన్ని ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముత్యం గౌడ్ సేవలు బీఆర్ఎస్ పార్టీ మరువదని అన్నారు. బీఆరెస్ పార్టీ దాతల నుంచి రూ.1,67,000 ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.